సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 సోమవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

### మోహిని అలంకారంలో

# జగన్మోహన సౌందర్యం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఆదివారం ఉదయం శ్రీ కోదండ రామ స్వామి మోహిని అలంకారంలో ఒంటిమిట్ట పుర ప్రజలకు దర్శన భాగ్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టీటీడీ పరిరక్షణలో శ్రీ కోదండ రామస్వామిని నూతన వస్త్రాలతో వివిధ రకాల కనక భూషణ పుష్పతరువులతో మోహిని అలంకారంగా ముస్తాబు చేసి పల్లకిపై ఆసీనులను గావించారు. కేరళ వాయిద్యాల, 4లో




## ప్రచార 'వరద'తో ఉత్సాహంలో టిడిపి
## అనుభవంతో వరద గెలుపుకు బాటలు
## ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరడం ఖాయం అంటున్న పసుపు సేన
## ప్రచారం లో దూసుకుపోతున్న వరదరాజులరెడ్డి,,,

**పసిడి కోటలో పసుపు జెండా ఎగరేసేందుకు తన అనుభవాన్ని అంతా రంగరించి, మండుటెండలో వయసును కూడా లెక్క చేయకుండా గెలుపు కోసం పెద్దాయన ప్రచారంలో దూసుకుపోతున్నారు. అనేక సంవత్సరాలుగా ప్రొద్దుటూరు శాసనసభ్యునిగా పనిచేసిన అనుభవంతో, సుదీర్ఘ పరిచయాలతో తన చూపు గెలుపు వైపు అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి చేస్తున్న ప్రచారానికి అద్భుత స్పందన లభిస్తుంది. టిడిపి అధినేత చంద్రబాబు ఎంతో నమ్మకంతో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వరదరాజుల రెడ్డిని నిలబెట్టారంటే ఆయన సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.**

కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: 1942లో స్వాతంత్ర రాకముందు పుట్టిన వ్యక్తి 2024లో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరవేసేందుకు 81 ఏళ్ల వయసులో కూడా మండుటెండను లెక్కచేయకుండా ప్రచారంలో దూసుకుపోతున్న తీరు, నేటి యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ఐదు సార్లు శాసనసభ్యులుగా ఆరో సారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నంద్యాల వరదరాజుల రెడ్డి వేసవిలో వేడిని తలపించేలా ప్రచార జోరును కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వైసీపీకి కోటగా ఉన్న ప్రొద్దుటూరులో విజయం సాధించాలంటే వరదరాజు రెడ్డి సరైన అభ్యర్థి అని చంద్రబాబు టికెట్ కేటాయించడంతో ప్రొద్దుటూరు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు,వైసిపి అధినేత జగన్ ప్రొద్దుటూరులో పర్యటించడంతో పోరు హోరాహోరీగా ఉన్న ప్రొద్దుటూరులో పెద్దాయన అనే పిలుచుకునే వరదారాజుల రెడ్డి మాత్రం తన అనుభవం, జోరుగతంలో తాను చేసిన పనులు, పరిచయాలతో ప్రచారంలో దూసుకుపోతూ ఆరవ సారి శాసనసభలోకి అడుగుపెట్టేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని, ఈ సారి ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరడం ఖాయమని తెలుగు తమ్ములు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**కూటమితో వరద కు అనుకూలం**

టిడిపి,జనసేన,బిజెపి కూటమి గా కలిసి పోటీ చేస్తుండడం టిడిపి అభ్యర్థి వరదకు కలిసి వచ్చే అవకాశం ఉందని, మూడు పార్టీల ఓట్లు బదిలి అయితే గెలుపు సులువవుతుంది, ఆ దిశగా టిడిపి అభ్యర్థి పనిచేస్తే మరోసారి పొద్దుటూరులో పసుపు జెండా ఎగరడం ఖాయమని పలువురు 6లో

# స్ట్రాంగ్ రూములలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయండి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అబిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్: స్ట్రాంగ్ రూమ్‌లలో పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అబిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ అబిషిక్త్ కిషోర్, ఎస్.పి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అబిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలను 7లో

# నిందితులకు ఓట్లు వేయవద్దని చెప్పాలి

## డాక్టర్ నర్రెడ్డి సునీత



వేంపల్లె మేజర్‌న్యూస్: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఓట్లు వేయవద్దని వైఎస్ఆర్, వివేకానందరెడ్డి అభిమానులు అందరికి చెప్పాలని డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి చెప్పారు. ఆదివారం వేంపల్లెలోని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి స్వగృహంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల బస్సు యాత్రలో జగనన్న మీద డబ్బులు ఇవ్వలేదనే కారణంతో పిల్లవాడు రాయిని విసరడం జరిగిందని చెప్పారు. జగనన్నపై రాయి విసరాడనే నేపంతో పిల్లవాడుపై పోలీసులు హత్యాయత్నం కింద నాన్ బెయిలబుల్ కేసును పెట్టి జైలుకు పంపంచారన్నారు. అయితే పులివెందుల నియోజకవర్గంలోని మురారిచింతల గ్రామంలో వృద్ధ దంపతులపై వైసీపీ నాయకులు దాడి చేస్తే అలాంటి వారిపై మాత్రం బెయిలబుల్ కేసు పెట్టడం ఎంత వరకు న్యాయమో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. బెయిలబుల్ కేసు పెట్టడం వల్ల వృద్ధ దంపతులపై దాడి చేసిన వ్యక్తులు దర్జాగా బయట తిరుగుతున్నట్లు చెప్పారు. మురారిచింతల దాడి విషయం తాను బయటికి తేవడంతో అవినాష్ రెడ్డికి, వైసీపీ పార్టీకి భయం పట్టుకుంది అన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎవరూ దాడులు చేయవద్దని కార్యకర్తలకు వైసీపీ పార్టీ ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. అన్యాయం జరుగుతుందని గొంతు అరిచి చెప్పుతుండడంతో వైసీపీ భయంతో వణుకుతున్నట్లు చెప్పారు. వైసీపీ నాయకులు ఎక్కడెక్కడ గొడవ చేస్తున్నారో ప్రజలు ధైర్యంగా బయట పెట్టాలని కోరారు. న్యాయం జరగాలంటే పోరాడే శక్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని కోరారు. నా తండ్రి వివేకానంద రెడ్డికి అన్యాయం జరిగిందనే నేను పోరాడుతున్నాను అన్నారు. ఎందుకంటే మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకూడదని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం పని చేసిన వివేకానంద రెడ్డి పైన మమకారం, అభిమానం ఉన్న విషయం స్పష్టంగా కనిపిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే వారికి కొన్ని నిబంధనలు ఉన్నాయాని చెప్పారు. పోటి చేసే వ్యక్తులకు సంబంధించి క్రిమినల్ కేసులు ఉంటే అభ్యర్థి అ విషయాన్ని అఫిడవిట్‌లో పొందుపరచాలని చెప్పారు. కాని అ నిబంధనలను అవినాష్ రెడ్డి, వైసీపీ పార్టీ పాటించడం లేదన్నారు. అటువంటి వ్యక్తికి వైసీపీ పార్టీ ఎందుకు టికెట్ ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. నామినేషన్ వేసిన 48 గంటల్లోలోగా లోకల్, నేషనల్ పత్రికలో ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు చెప్పారు. వైసీపీ పార్టీకి చెందిన అభ్యర్థుల క్రిమినల్ సమాచారాన్ని పార్టీ 6లో

# టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి



గాలివీడు, మేజర్ న్యూస్ టీడీపీతోనే మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాయచోటి నియోజక వర్గ టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డీ పేర్కొన్నారు. ఇంటింటికి టీడీపీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా అది మండల టీడీపీ సీనియర్ నాయకులు మందపాటి రవీంద్ర బాబు అధ్వర్యంలో అరవీడు గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్రామాల నుంచి వైసీపీని తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. మండలములోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పూలసర్పంచ్ పార్థ సారధి రెడ్డీ, మాజీ సర్పంచ్లు భద్రప్ప, ప్రభాకర్ నాయుడు, పార్టీ నాయకులు శంకర నారాయణ, రామ్మోహన్ నాయుడు, నాగేశ్వరావు, మీటే నాయక్, మాజీ డీలర్ మిట్టపల్లి వెంకట రమణారెడ్డి, అరవీడు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలపై అవగాహన



ముద్దనూరు మేజర్ న్యూస్ మండలంలోని కమ్మవారిపల్లె, చౌటువారిపల్లె గ్రామాల్లో ఎస్పీ సార్ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల పరిశీలన, పల్లెదర్శిని కార్యక్రమంలోప్రజలతో మమేకమై ఎన్నికలపై అవగాహన కల్పించి ఎన్నికల సమయంలో క్రిమినల్ కేసుల్లో చిక్కుకోవద్దని సిఐ దస్తగిరి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మికుల వార్షికోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలకు ఓటు ద్వారా తనను ఆశీర్వదిం చాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజల ను అభ్యర్థించారు. ఆదివారం స్థానిక మునయ్య దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మికుల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ధర్మం తన వైపే ఉంటే తనను గెలిపించాలని లేదంటే తిరస్కరిం చాలని విజ్ఞప్తి చేశారు. తనకే ఎందుకు ఓటేయాలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు గెలిపించాలని ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రొద్దు టూరు నియోజకవర్గంలో గత 30 ఏళ్లుగా జరగని అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాల వల్ల చేకూరిన లబ్దిని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభు త్వం ద్వారా ప్రజలకు మేలు జరిగిందంటేనే ప్రొద్దుటూరు నియోజక వర్గంలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమైతే ప్రజల కష్టసుఖాలలో మానవతా హృదయంతో తాను ఆర్థికంగా సహాయపడి ఉంటే రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దు టూరు నియోజక వర్గంలోని భవన నిర్మాణ కార్మికులకు అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు రామాం జనేయులు ప్రధాన కార్యదర్శి వీరయ్య సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే పార్టీకి శ్రీరామరక్ష

## లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్ – అభివృద్ధి సంక్షేమమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లి లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడిగోట మోహన్ రెడ్డి,ఎమ్మెల్యే సోదరుడు సందీప్ రెడ్డిలకు ఎంపీటీసీ సూరం నాగభూషణమ్మ వారికి గజ మాల కర్పూర హరతులతో స్వాగతం పలికారు. అనంతరం హరిజనవాడలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సోదరుడు, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి జడ్పిటిసి వెంకటరమణ గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు కర్పూర హరతులతో మహిళలు స్వాగతాలు పలికారు. భారీ జనసందోహం వెంటరాగా వారి ప్రేమానురాగాల మధ్య.. కార్యకర్తల ఉత్సాహాల నడుమన హరిజనవాడ నలుగుట్టపల్లి కస్పా నందు ఇంటింటి ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాయచోటి శాసనసభ్యులు గా చేయుచున్న గడికోట శ్రీకాంత్ రెడ్డి రాజంపేట పార్లమెంటు సభ్యునిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పోటీ చేయుచున్న అభ్యర్థులను అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. వైస్సార్సీపీ నాయకులు మండల ప్రెసిడెంట్ గడిగోట జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పీటీసి వెంకటరమణ,సింగల్ విండో ప్రెసిడెంట్ అయోధ్య పురం పెద్దిరెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం భూషణ్ రెడ్డి, రామాంజ నేయులు, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, డైరెక్టర్ ఆంజనేయులు, భక్త, కనపర్తి చెన్నారెడ్డి, చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ మురళీధర్ రెడ్డి, రాజా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివశంకర్, సత్య యాదవ్, వైస్ ఎంపీపి, రవిశంకర్ రెడ్డి, బాబు, ఆర్ ఎంపి రమణ, ఓబులేసు, దువ్వరు ఆంజనేయులు, నాయకులు కార్యకర్తల ప్రచారంలో పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



తొండూరు. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొం దురు మండలంలోని ఉడవగండ్ల గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్సీపీ మండల ఇంఛార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. వైఎస్ఆర్సీపీ యువ కెరటం వైఎస్ అభినవ్ రెడ్డితో పాటు మండల వైఎస్ ఆర్సిపి నాయకులు, గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇంటిం టికి వెళ్లి జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో 40 కుటుంబాలు చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కొత్తపల్లి పంచాయతీలో కానపల్లి గ్రామంలో ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఆదివారం వైసిపి లో మాజీ ఎం పి టి సి గుమ్మల దేవేంద్ర్ రెడ్డి ఆధ్వ ర్యంలో 40 కుటుంబాలు చేరారు. గోసుల శంకర్ రెడ్డి టౌన్ బ్యాంక్ మాజీ డైరె క్టర్, గోసుల సాయి వినోద్ రెడ్డి, జేష్ఠది యేసేబు, రామాజ నేయులు, గోసుల రామసుబ్బారెడ్డి, టప్ప అబ్దుల్ ఉల్లా, టప్ప మహబూబ్ బాషా, పోసా జయంత్, రెడ్డయ్య, ఎస్ కె వల్లి, సాదు వెంకటేశ్వర్లు, పోసా చరణ్ పాల్గొన్నారు.

# వైయస్ కుటుంబానికి వడ్డెరలు పెట్టని కోట

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గం వడ్డెర సామాజిక వర్గీయుల ఆత్మీయ సమావేశాన్ని పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ ఆడిటోరియం భాకరాపురం నందు నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా విచ్చేసిన వైయస్ఆర్ సీ పీ మున్సి పాలిటీ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కుటుం బీకులకు వడ్డెర సామాజిక వర్గీయులతో ఉన్న అనుబంధాన్ని స్నేహ బంధాన్ని నమ్మిన బంటు విధానాన్ని గుర్తు చేసారు. వై యస్ కుటుంబం వడ్డెర సామ జిక వర్గీయులు పెట్టని కోట అని కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పులి వెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్వల్లపు వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలకి 4045 వేల కోట్ల రూపా యలను 11లక్షల మందికి ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని గుర్తు చేశారు. వైయస్ ఆర్జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యదర్శి దేరంగుల ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గీయులు తమ అమూల్యమైన ఓటు ను జగన్కు అవినాష్ రెడ్డికు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. పులి వెందుల జేసీయస్ కన్వీనర్ చంద్ర మౌళి, వైయస్సా ర్సీపి రాష్ట్ర బీసీ విభాగ అధ్యక్షులు బత్తల వెంకటరమణ, మాజీ డిఎస్పి వైఎస్ఆర్సిపి నాయకులు వేణుగోపాల్, పులివెందుల పట్టణ వైఎస్ఆర్సిపి కార్యదర్శి హాల్ గంగాధర్, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగన్ని ముఖ్యమంత్రి చేసుకోవాలని అందరు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రామరాజు వెంకట స్వామి కొండయ్య అమర్ మునీంద్ర లోకేష్ సిద్ధగురుడు వేంపల్లి చక్రాయపేట పులి తవెందుల తొండూరు లింగాల సింహాద్రిపురం వేముల పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర సామాజిక వర్గీయులు పాల్గొన్నారు

# జగనన్నకు అండగా నిలబడదాం

## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ ఇసి దినేష్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: ప్రజా పాలన కోసం మరోసారి జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించండి అని,జగనన్న ప్రభుత్వానికి అండగా నిలబడదాం అని ముఖ్యమంత్రి మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కోరారు.సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని,ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ఎంఎల్ఏ గా జగన్ మోహన్ రెడ్డి కి,ఎంపీ గా అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కోరారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేముల మండలం లోని వి.కొత్తపల్లి గ్రామం నందు ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారంను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల మండల పరిశీలకులు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లింగాల రామలింగా రెడ్డి, పిసిబి సభ్యులు మరక శివ కృష్ణరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ చంద నీలావతి,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలతో కలిసి చేపట్టారు. వి.కొత్తపల్లి గ్రామలలో ఇంటి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వి.కొత్తపల్లి గ్రామంలో అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు చంద నీలవతి,నరసింహ రెడ్డి, ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ, మాజీ ఎంపిటిసి మల్రెడ్డి, స్థానిక సర్పంచ్లు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గంగ రాజు, రంగనాథము, ఎంపీటీసీ ఓనిపేంట రామచంద్రరెడ్డి, ఎంపీటీసీ బాబ్జన్, చంద్ర శేకర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, చల్లా సునీల్కుమార్, రాములయ్య, విజయభాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్కు సుబ్బారెడ్డి, లక్ష్మన, శ్రీధర్, నారాయణ స్వామి,సర్పంచ్ నాగప్ప, వెంకటరమిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వంశి, ప్రేమ్ సాగర్, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు 87 మంది హాజరు

సంబేపల్లి – మేజర్ న్యూస్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశపరీక్షకు 87 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన 107 మంది దరఖాస్తు చేసుకోగా 80 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# కొత్తపల్లిలో పెద్దిరెడ్డికి ఘనస్వాగతం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆదివారం మదనపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా రామసముద్రం నుండి మదనపల్లికి భారీ బైక్ ర్యాలీగా వచ్చారు. ఈ నేపథ్యంలో మదనపల్లి మండలం, కొత్తపల్లిలో కన్వీనర్ మహేష్‌బాబు, కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం మంత్రి పెద్దిరెడ్డి విచ్చేశా రన్నారు. మంత్రి పర్యటనకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. దారి పొడవునా ప్రజలు నీరాజనం పలికారన్నారు. నిరంతరం ప్రజల సంక్షే మం కోసం పని చేయడంలో పెద్దిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ ముందుం టుం దన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దిరెడ్డి కుటుంబం బ్రాండ్ అంబాసిడర్ లాంటిదన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ భారీ మెజారిటీతో గెలిపించు కొని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ కాలనీ ఎంపీటీసీ బషిరి,ఆవుల భువనేశ్వరి, వైసిపి నాయకులు రాటకొండ నవీన్, శివ, సందీప్, ఎం.మోహన్ బాబు, చిన్ను, రామచంద్ర, సతీష్, గంగా ధర్ వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజ్జ రోషన్నను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తాం



బి కోడూరు మేజర్ న్యూస్ : బి.కోడూరు మండలంలో ఐయి త్రం పేట పంచాయతీలోని అయ్య వారిపల్లె, అమ్మవారిపేట గ్రామాల్లో ఆదివారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, టిడిపి మండల పార్టీ అధ్య క్షుడు రామ చంద్రారెడ్డి ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జరగబోవు సాల పత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపిస్తే నియోజక వర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తామన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందా లంటే కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయని జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి ఇంటికి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పవన్ బాలయ్య, కేశవ, మద్దయ్య మాజీ సర్పంచ్ బాల గురయ్యా, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రాకతో పార్టీ శ్రేణులలో పెరిగిన జోష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాకతో మదనపల్లి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు మరింత జోష్ పెరిగిందని మాజీ సైనికుడు, వైసిపి నాయకుడు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎన్ని కల ప్రచారంలో భాగంగా రామసముద్రం నుండి మదనపల్లికి విచ్చేసిన మంత్రికి చిప్పిలి నుండి భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మల్లికార్జున రెడ్డి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనా కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి,వారి శ్రేయస్సు కోసం కృషి చేశారని కొనియాడారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం నిరంతరం ప్రజా శ్రేయస్సుకు పరితపిస్తోం దన్నారు. వారి రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తుంటారన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదన పల్లె ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదులను గెలిపించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి రథసారధిని అఖండ మెజారిటీతో గెలిపించండి

## మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముం దుకు నడిపిస్తున్న రథసారధి జగనన్నకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం పులివెందుల పట్టణంలోని స్థానిక భాకరాపురం వీది లో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరు గుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వైకాపా మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించారు. పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని ఆశీర్వ దించి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికై సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా ఉన్నత స్థానంలో నిలబెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపు తున్న సీఎం జగనన్నకు రాష్ట్ర ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీ వర్గం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి చేశారని రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర మైనార్టీ వర్గం వైసీపీ పార్టీకి ఓట్లు వేసి అండగా నిలబడుతుందని తెలిపారు. సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డికి లక్ష పైచిలుకు మెజారిటీ కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నా రని అందులో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వ ర్యంలో చేపట్టిన ఇంటింటి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీగా మద్దతు లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైకాపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని ఆదరించండి

## క్లస్టర్ ఇంచార్జి బుజన్న



చెన్నూరు మేజర్ న్యూస్ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపిస్తే అందరి సమస్యలు తీరి,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ నాయకులు చెన్నూరు క్లస్టర్ ఇంచార్జి వెంకట సుబ్బారెడ్డి (బుజన్న) అన్నారు. కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రామనపల్లె పంచాయతీలో ఇంటి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న) మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అందడంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాల న్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ బాషా,బీసీ సెల్ పార్ల మెంటరీ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, భవాని ఆచారి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలోని కథ రామాయణమే

రాజంపేట, మేజర్ న్యూస్ ఆదికావ్యమైన రామాయణంలో ప్రతిపాదింప బడిన విషయం ప్రతి ఇంటిలోనూ ఉంటుందని అదే రామ కథా మాధుర్యమని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు యూపీ రాయుడు పేర్కొన్నారు. స్థానిక మెయిన్ రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న రామాయణ సప్తాహం కార్యక్రమాల్లో భాగంగా ఐదవ రోజైన ఆదివారం సాయంత్రం రామాయణం – ఇంటింటి కథ అనే అంశంపై ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పితృ వాక్య పరిపాలకునుగా ఏకపత్ని వ్రతునిగా శ్రీరాముడు ఆదర్శవంతమైన జీవనాన్ని గడిపిన తీరు యావత్ మానవాళికి అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగన పల్లి వెంకటరమణ, భగవాన్ గీతా సేవా సత్సంగం అధ్యక్షులు బొమ్మవరం మునీశ్వర్‌రెడ్డి, కార్యాధ్యక్షులు వెంకటరమణారెడ్డి, కోశాధికారి నాగ వేణు గోపాల్ రెడ్డి, బద్వేలు సుబ్బరాయుడు, సిద్ధ లింగారెడ్డి, నందకిషోర్ గౌడ్ శ్రీవారి భక్తసేవాసమితి అధ్యక్షులు రఘునాథ్, ఇందిరమ్మ, రేఖా రాణి పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేల గెలుపు కోసం గజ్జల శృతి ముమ్మర ప్రచారం



కె.వి పల్లి మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గం కెవిపల్లి మండలం జడ్పిటిసి సభ్యురాలు గజ్జల శృతి, వైసిపి ఎంపీ అభ్యర్థి పెదిరెడ్డి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గెలుపు కోసం ప్రతి గ్రామంలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఎండలను సహి తం లెక్కచేయకుండా ఆమె తన పార్టీ కార్యకర్తలతో ఉదయం నుండి మధ్యా హ్నం వరకు తిరిగి సాయంత్రం నుండి రాత్రి 8 గంటల వరకు ప్రచారం చేస్తు న్నారు. జగనన్న ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. గజ్జల శృతి మాట్లాడుతూ వైసీపీ ఓడిం చడానికి టిడిపి బిజెపి జనసేన ఏకమై అయ్యాయని అయితే ఓటర్లందరూ జగనన్న వైపే ఉన్నారని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని గజ్జల శృతి తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి కూటమిని గెలిపించుకోవాలి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని హనుమన్ గుత్తి గ్రామంలో ఆదివారం చలిపిరాళ్ల గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుం డాలంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సభ్యు రాలు భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సదుపులో ఆదినారాయణ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి ఇద్దరినీ అత్యధిక ఓట్ల మెజార్టీ గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బద్వేల్‌లో బిజెపి జెండా ఎగరేయండి




అట్లూరు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు, బద్వేల్ బిజెపి అభ్యర్థిగా బొజ్జరోసన్నను అధిష్టానం ఖరారు చేసింది ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొండూరు పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధిని, ప్రవే శపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంచుతూ, కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి రాబోతుందని అలాగే బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్నకు ఓటు వేసి వేపించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు అందులో భాగంగా మహమ్మదయ పల్లి గోపినాధపురం చౌటుపల్లి గ్రామాలలో ఇంటింటి తిరిగి ప్రచారం చేశారు ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు బిజెపి అట్లూరు మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అట్లూరు వేణు అట్లూరు ఆంజనేయులు కడప జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య బిజెపి నాయకులు తిరుపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్మోహన సౌందర్యం

మొదటి పేజీ తరువాయి



ఆధ్యాత్మిక నృత్యాల, కోలాటాల మంగళ వాయిద్యాల నడుమ జగన్మోహనుని గ్రామోత్సవం నింగిని తాకింది. ఒంటిమిట్ట పుర ప్రజలు నీలి మేఘ శ్యాముణ్ణి కనులారా దర్శించుకుని యధావిధిగా టెంకాయ కర్పూరం సమర్పించి ఆనందంతో పరవశించి పోయారు. రామ భజనల్లో నిమగ్నమయ్యారు. సాక్షాత్తు వైకుంఠం నుంచి శ్రీమన్నారాయణ మూర్తి ఏకశిలా నగర రాముని రూపంలో ప్రత్యక్షమై భక్తులను అనుగ్రహించాడా అన్నట్లుగా భక్తుల మనసుల్లో ప్రతిధ్వనులు ఊగిసలాడాయి. ఎంతో భక్తి పరవశ్యంలో జగదభిరాముని గ్రామోత్సవం సాగింది. చెక్కభజన బృందాలు చిన్నారుల నాట్య సవ్వడులలో, స్వామి వారిని కీర్తిస్తుండగా భక్తులు దర్శించడం జరిగింది. పురాణ విషయాల్లోకి వెళితే మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో రమనీయంగా అద్భుతంగా వర్ణింపబడింది. ఆనాడు రాక్షసులు దేవతలు అమృతం కోసం క్షీర సాగర మదనంగావిస్తారు. చివరికి అమృతం లభించింది. పంచుకోవడంలో దేవతలకు రాక్షసులకు కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించుటకై శ్రీమహావిష్ణువు మోహిని రూపదారియై దేవతల పక్షపాతిగా నిలబడి అమృతం పంచుతూ మోహిని రూపంలో శ్రీమహావిష్ణువు దర్శనమిస్తాడు. తనకు భక్తులు కాని వారు ఆ మాయలో ఉంటారని ప్రసన్నులైనవారు ఆ మాయను సులభంగా దాటగలరని మోహిని రూపంలో ఉన్న శ్రీ కోదండరామస్వామి భక్తులకు తెలియజేస్తున్నారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, సూపరిన్‌టెండెట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ సిబ్బంది రాజేంద్ర నాయక్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వినోద్ భక్తజన బృందం తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో తెదేపా ఇంటింటి ప్రచారం



ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల కేంద్ర పరిధిలోని టీచర్స్ కాలనీలో ఆదివారం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో తెదేపా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించే దిశగా టిడిపి నాయకులు మండల పరిధిలోని టీచర్స్ కాలనీ లో పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టిడిపి మండల కార్యదర్శి జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ ని గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి నాయకులు ప్రజలను అభ్యర్థించారు.అప్పుల ఊబిలో కూరుకు పోయే టట్లు చేసిన వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎక్కడ ఓడిపోతామనే భయంతో ప్రజలను మభ్యపెడుతూ, వారిలో సానుభూతి పొందడానికి రకరకాల నక్కజితులు ప్రదర్శిస్తున్న వైసిపిని ఇంటికి పంపేదానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు టిడిపి సైకిల్ గుర్తుపై వేసి మైదుకూరు నియోజకవర్గం ను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి. హర్షత్. హబీబ్ .బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, కేకే బ్రదర్స సుంకు సత్యం మురళి క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కొరకు ఆవిర్భవించిన పార్టీ టీడీపి

ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపి నాయకులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాని టీడీపి నాయకులు. పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తమ్ముని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘనా రెడ్డి, తమ్ముని భార్య మారెడ్డి చందన తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపి మేనిఫెస్టో గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి అయిన భూమేష్ రెడ్డిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభంజనంలో నేషనల్ పార్టీలైన కాంగ్రెస్ బీజేపీనే కొట్టుకుపోయాయని ఇక పిల్ల పార్టీల పరిస్థితి చెప్పనవసరం లేదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపి పార్టీ గెలుపు తధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక సంఘ అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహంతుల్లా, లాయర్ రామ కృష్ణారెడ్డి, కాసిం వల్లి, నాగరాజు, ఆకుల ప్రసాద్ మహిళా నాయకురాలు బింగి లక్ష్మి దేవి, రమీజా, గోగుల లక్ష్మీదేవి,నాదెండ్ల పీరమ్మ, భూషం హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి మద్దతుగా బిజెపి ఇంటింటి ప్రచారం

పుల్లంపేట,మేజర్ న్యూస్‌బీ పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ కి ఓటు వేయవలసిందిగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన రాష్ట్రంలో సాగనంపాలంటే ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని, కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నప్పుడే అభివృద్ధి వేగంగా జరుగుతుందని వారు అన్నారు గత ఐదు సంవత్సరాలుగా ఈ రాష్ట్రం బీహార్ కన్నా అభివృద్ధిలో వెనకబడిందని, తిరిగి ఇది గాడిలో పెట్టాలంటే ఎన్డీఏ కూటమి బలపరిచిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ,అలాగే కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి రావాలని వారు అన్నారు.



ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు, బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసులు, బిజెపి మండల అధ్యక్షులు రామకృష్ణ, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి నాయకులు తోట శ్రీనివాసులు, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బి కోడూరు మేజర్ న్యూస్ : బి.కోడూరు మండలం ఐత్రంపేట దగ్గర మోటారు సైకిల్ అదుపు తప్పి బోల్తా పడటంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. బద్వేలు పట్టణంలోని శివానగర్‌కు చెందిన మహబూబ్ బాషా పని నిమి త్తం భార్యాతో కలిసిపోరుమామిళ్ళ కు మోటారు సైకిల్ పై వచ్చి తిరిగి వెళ్తుండగా ఐత్రంపేటదగ్గరమోటారు సైకిల్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మహబూబ్ బాషా అక్కడికక్కడే మృతి చెందగా, భార్యకు గాయాలయ్యాయి. బి.కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సీతారామ కళ్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ

ఒంటిమిట్ట. మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 22వ తేదీ సోమవారం సాయంత్రం టిటిడి ఆధ్వ ర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే సీతారామ కళ్యా ణోత్సవానికి కోటి తలంబ్రాలను ఆదివారం తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు టిటిడి అధికా రులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోటితో వలచిన 180 కేజీల బరువు కలిగిన కోటి తలంబ్రాలను సీతారామ కళ్యా ణ ఘట్టంలో భాగంగా ఉపయోగిస్తున్న తలంబ్రాల ను అందించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ తలంబ్రాల కోసం ఆరు నెలల పాటు వరి పంట ప్రత్యేకంగా పండించడం జరిగిందని నాలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తి భావంతో మూడు నెలల నుంచి గోటితో వలచి రామయ్య కళ్యాణోత్సవానికి అందజేస్తున్న తలంబ్రాలను సిద్ధం చేశారని అన్నారు. ఈ సంఘం తరఫునుంచి గత 13 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, ఏడు సంవత్సరాలుగా ఒంటిమిట్ట శ్రీ కోదండ



రామస్వామికి కళ్యాణోత్సవంలో కోటి తలంబ్రాలను అందిస్తున్నామన్నారు. ఇటువంటి అవకాశం కోదం డ రాముడు తమకు అందించడం ఎంతో పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ డిప్యూటీవో నగేష్ బాబు, ఆలయ సూపరిండెండెంట్ హను మంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు ఆలయానికి తరలి వచ్చిన భక్తులు తదితరులు ఉన్నారు.

# జడ్పీటీసీ నరేన్ రెడ్డి ముమ్మర ప్రచారం

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: తన తండ్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి గెలుపు కోసం చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ పి నరేన్ రామాంజుల రెడ్డి ఆదివారం మండల పరిధిలోని బుగ్గ లేటి పల్లె, నాగిరెడ్డి పల్లె ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి ఎమ్మెల్యే గా తన తండ్రి రవీంద్రనాథ్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని వర్గాలకు మేలు జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి గా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు స్థానిక ప్రజలు నరేన్ రెడ్డి కి బ్రహ్మ రథం పట్టారు టిడిపి నేత చంద్రబాబు మోసాలను ఆయన తూర్పార బట్టారు మన పిల్లలకు విద్య వైద్యం, ఉద్యోగం ఉపాధి అవకాశాలు కావాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక వైసిపి నేత మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి,16 వ డివిజన్ ఇన్చార్జి



నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గూడాశేఖర్ రెడ్డి, మట్లి శ్రీనివాసులురెడ్డి,మట్లి జగన్ మోహన్ రెడ్డి, సదానంద రెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, కళా యాదవ్, వెంకటయ్య యాదవ్, శంకర్ యాదవ్, షఫీ, సింగిల్ విండో ఈడిగ డైరెక్టర్ క్రిష్ణయ్య, ఎస్సీ సెల్ మండల నాయకులు శ్రీనివాసులు, బియ్యాలి లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయండి

## టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా నియంతృత్వ వైసిపి పాలనకు ఎదుర్కొనే చర్యలో భాగంగా టిడిపి బిజెపి జనసేన ఉమ్మడిగా ముందుకు సాగవలసిన అవసరం ఉందని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎరుకలవీధి శ్రీకృష్ణదేవరాయ నగర్ ప్రాంతాలలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నతో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రితేష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీతో టిడిపి పొత్తు పెట్టుకోవడానికి బూచిగా చూపిస్తూ మైనార్టీలలో అభద్రత భావాన్ని పెంపొందించేందుకు కొంతమంది రాజకీయ ప్రత్యర్థులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మొదటి నుండి బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం తెలుగు దేశం పార్టీ కట్టుబడి ఉందని ఈ అంశాన్ని ఓటర్లు గుర్తుంచుకోవాలని తెలిపారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీతో తెలుగుదేశానికి పొత్తు ఉండడం వల్ల రానున్న ఎన్నికలలో వైసిపి దౌర్జన్యాలను సమర్థవంతంగా ఎదురుకోవచ్చని రాజకీయంగా మూడవ శక్తిగా ఉన్న బలిజ సామాజిక వర్గం ఓటర్లు తమ ప్రతినిధి అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెంట నడుస్తారని అన్ని రాజకీయ సమీకరణలను బేరీజు వేసుకొని కూటమిగా కలిసి నియంతృత్వ వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సమిష్టిగా ముందుకు సాగుతున్నామని ఈ అంశాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమన్వయం ఉంటే అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందుతాయని అవినీతికి చిరునామాగా నిలిచిన వైసిపి ఆగడాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని అంశాన్ని ప్రజలు గమనించాలన్నారు ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయ భావాలు కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపై కలసి పని చేయడంవల్ల అప్రాజస్వామిక శక్తులను సమర్థవంతంగా ఎదుర్కో గలమని ఆయన తెలిపారు. బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ భారతదేశాన్ని బలియమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ పాలనలో మైనార్టీలపై ఏ విధమైన దౌర్జన్యాలు జరగలేదని అన్నారు.

**గెలిచాకవంద రోజుల్లోనే సమస్యలను పరిష్కరిస్తా**

ఆదివారం దేవరాయనగర్ ఎరులకల వీధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రితేష్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలలో భాగంగా టిడిపి అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకమైన ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్వేలు పట్టణ టిడిపి అధ్యక్షుడు గుర్రంపాటి వెంగలరెడ్డి, శంకర్ రెడ్డి, యానాది రెడ్డి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బూటకపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

## మదనపల్లి పర్యటనలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : కూటమి బూటకపు హామీ లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం మదన పల్లి నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ముందుగా రామసముద్రం నుండి బైక్ ర్యాలీ ద్వారా ఆయన రాగా పార్టీ కార్యకర్తలు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మదనపల్లి మిషన్ కాం పౌండులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దే శించి ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్, ఎంపిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఏడాది లోపు హంద్రీ-నీవా నీరు మన ప్రాంతానికి అందుతోం దన్నారు. చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి కుప్పంకు కూడా నీరు ఇవ్వలేక పోయారని విమర్శించారు. వై.ఎస్.జగన్ ముఖ్య మంత్రి అయ్యాక హంద్రీ-నీవా కాలువ పూర్తి చేసి కుప్పానికి నీరు ఇచ్చారని గుర్తు చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి తీసే సిన తహశీల్దార్ అని, ఆయన కూడా ప్రగల్భాలు పలుకు తున్నారని విమర్శిం చారు. కిరణ్ కుమార్ రెడ్డికి డిపాజిట్ కూడా ప్రజలు ఇవ్వరన్నారు పార్టీలు, కులాలు చూడకుండా అందరికీ పథ కాలు అందించామని, కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమా నంగా తీసుకుని సిఎం వై.ఎస్. జగన్ పథకాలు అందించారని, కరోనాతో రెండేళ్లు నష్ట పోయినా ఇక్కడ పథకాలు ఆపకుండా సిఎం పాలన కొనసాగించారని కొనియా డారు. 2014లో 100 పేజీల మానిఫెస్టో, 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? చంద్రబాబు చెప్పుకోవడానికి చేసింది ఏమీ లేదని,అందుకే నిన్న సత్యవేడు సభలో కూడా నన్ను,సిఎంను దూషిస్తున్నారన్నారు.చంద్రబాబు బూటకపు హామీలు,సూపర్ సిక్స్ పథకాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.తప్పకుండా ప్రజలందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వై.ఎస్.జగన్ మరియు వైసిపి అభ్యర్థులకు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్లు జింక వెంకటా చలపతి, నూర్ అజాం, యువ నాయకులు శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,ముబషీర్ అహ్మద్ మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైసీపీ కర్తవ్యం...!

## వైసిపి యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి



బద్వేలు మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమ పాలనలో దేశానికి ఆదర్శవంతంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ను పరిపాలిస్తున్న వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గడచిన ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సంక్షేమ పాలనను అందించి ఎందరో జీవితాలలో వెలుగులు నింపాడని వైసిపి యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి అన్నారు పట్టణము లోని విద్యానగర్లో ఆదివారం వైసిపి నాయకులు నిర్వహించిన విస్తృత ప్రచారం లో ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి కబుర్లు చెప్పిన గత పాలకులు నేడు నిసిగ్గుగా సంక్షేమ మంత్రాన్ని పటిస్తూ ప్రజలను మోసగించాలని ప్రయత్నిస్తు న్నారని ఆయన ఆరోపించారు రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని ఆర్థిక ప్రగతి దెబ్బతిం టుందని విమర్శలు గుప్పించిన ప్రతిపక్షాలు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చి తాము అధికారంలోకి వస్తే సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల వారిగా సిమెంట్ రోడ్ల నిర్మాణం సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలలో వైసిపి పాలన ప్రజ మన్నన లను పొందిందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వైసిపి గెలుపు సంక్షేమ రాజ్యాన్ని సుస్థిరం చేస్తుందన్నారు అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్ల జేబులు నింపిన తెలుగుదేశం పార్టీ నేడు సంక్షేమ పథకాలతో ప్రజా ఆదరణ ను పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించడమే కాకుండా ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు కొత్త భాష్యం చెబుతూ తాము అధికారం లోకి వస్తే అవే పథకాలు అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి వైసిపి మున్సిపల్ కన్వీనర్ ఈ. వై.యద్దారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగోళ్ల గోపాలస్వామి 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యం వార్డు ఇన్చార్జులు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆదరించండి... అండగా ఉంటా...

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలను అందించే వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్, వైసీపీ నాయకులు మాలిక్, అయూబ్, రియాసత్ అలీ ఖాన్, గణపతి రెడ్డి, కుంచె శ్రీనివాసులు, దొరగుండ్లవారిపల్లి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక డా: వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప వారి శిష్య బృందంచే జానపద వెస్టర్న్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వస్తావా జానకి వంగ తోటకి, లాలాగూడా అంబరు పేట మల్లే పల్లి మలక్ పేట టీల్లు అన్న డీజే పెడితే టిల్లా టిల్లా ఆడాలా, నువ్వు నవ్వుకుంటూ వెళ్లిపోమాకే నా గుండె నేమో గిల్లి పోమాకే, హే కళ్ళజోడు కాలేజీ పాప జూడు తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ కిషోర్, పరిపాలనా అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజనుల సంక్షేమం బీఎస్పీతోనే సాధ్యం

## - బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్



మదనపల్లె, మేజర్ న్యూస్ : బహుజనుల సంక్షేమం బీఎస్పీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కుమారపురం, గాంధీపురం ప్రాంతాలలో మదనపల్లి నియోజకవర్గం బిఎస్పి అభ్యర్థి డాక్టర్ నరసింహులు తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా కుమారపురం భారీ గజమాలతో వీరికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీలతో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ పార్టీలు పూర్తిగా విఫలమయ్యా యని విమర్శించారు. వైకాపా పాలనలో దాడులు, దౌర్జన్యాలు,అరాచకాలు మితిమీరి పోయాయన్నారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. బీఎస్పీని ఆదరిస్తే సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మాయావతి ప్రజల సంక్షేమానికి అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బీఎస్పీని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేడు డాక్టర్ సుధా నామినేషన్



అట్లూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు బద్వేల్ నియోజకవర్గం నుండి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ సుధా నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు ఈ సందర్భంగా బద్వేల్ నియోజక వర్గం లోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి భారీ ఎత్తున అట్లూరు మండలంలో ఉండే నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు జగనన్న అభిమానులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు ఉదయం 9:30 నుండి మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు ర్యాలీ జరుగుతుందని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పేర్కొన్నారు

# పసిడికోటలో పెద్దాయన జోష్

మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా పక్కా ప్రణాళికలతో వరదరాజులు రెడ్డి ముందుకు వెళ్తుండడం, ప్రజలలో అనుకూల సంకేతాలు వస్తుండడంతో ప్రొద్దుటూరులో రోజురోజుకి పెద్దాయన బలం పెరుగుతుందని, తన శిష్యుడు పై ఎలాగైనా గెలిచేందుకు తన వయసును కూడా లెక్కచేయకుండా మండుటెండలో టిడిపి అభ్యర్థి చేస్తున్న ప్రచారం చూస్తుంటే వరదరాజుల రెడ్డి ప్రజల ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**81ఏళ్లలో వరద ముమ్మర ప్రచారం**

81 ఏళ్ల వయసులో మండు టెండలను లెక్క చేయకుండా టిడిపి అభ్యర్థి చేస్తున్న ప్రచారం పసిడిపురంలో పసుపు జెండా ఎగరవేసేలా సంకేతాలు కనిపిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పోల్ మేనేజ్మెంట్ లోనూ, కార్యకర్తలకు అండగా ఉండడం లోనూ, సుదీర్ఘ రాజకీయ అనుభవం లోనూ వరదరాజుల రెడ్డి రాజకీయం ఈ సారి ప్రొద్దుటూరులో పని చేయబోతోంది అని తెలుగు తమ్ములు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పెద్దాయన అసెంబ్లీలో అధ్యక్ష అనే అవకాశాలు ఉన్నాయని,వరద జోరుకు ప్రొద్దుటూరు పసుపుమయం అవ్వడం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.మరి 81సంవత్సరాల వయసులో చివరి అవకాశం కోసం ప్రొద్దుటూరు బరిలో నిలిచిన పెద్దాయన వరదరాజుల రెడ్డి పోరాటంకు ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వనున్నరో వేచి చూడాలి.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం



ములకలచెరువు, మేజర్న్యూస్, ములకలచెరువు మండలంలోని స్థానిక ప్రవేట్ ఫంక్షన్ హాల్ ఆదివారం జరిగిన తంబళ్లపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసిన అయన మాట్లాడుతూ అంబేద్కర్ దృక్పథంతో, సామాజిక న్యాయస్ఫూర్తితో నడుస్తున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమ లక్ష్యాన్ని గౌరకవించకుండా, దెబ్బతీయాలనీ కుట్రలు చేసి, సుప్రీం కోర్ట్లో విచారణ సందర్భంగా కనీసం లాయర్ని కూడా పెట్టకుండా మాదిగ బిడ్డల భవిష్యత్ని అంధకారంలోకి ముఖ్యమంత్రి జగన్ నెట్టాడని, ఇలాంటి మాదిగల అభివృద్ధి నిరోధకులను మాదిగలు తిప్పికొట్టి, జగన్ను రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు గెలుపుతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని, గత చరిత్రే సాక్ష్యంగా నిలిచిందని అన్నారు.అన్ని రంగాల్లో మాదిగల ఆస్థిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, హక్కులను కాపాడడానికి ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ప్రతి మాదిగ బిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ప్రతాప్ మాదిగ అధ్యక్షతన, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నా మాదిగ, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు వెంకటప్ప, భవాని వెంకటేష్, అంగడిళ్ళు రమణ, గుండ్లపల్లి మల్లిఖార్జున, పిటీఎం చంద్రా, నాయకులు పులికల్లు చంద్రా, మల్లెల రవీ, తెట్టు కుమార్, కృష్ణప్ప, సుధాకర్, వెంకటప్ప, ముద్దలదొడ్డి రమణ లతో పాటు నియోజకవర్గంలోని 6మండలాల మండల అధ్యక్షులు, సీనియర్ మండల కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దప్పెర్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : నియోజవర్గ పరిధిలోని మైలవరంలో నివాసం ఉంటున్న దప్పెర్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారిని దేవగుడి గ్రామంలో కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పార్టీలో చేరిన వారు ఖాసిం, బెన్నీ, సాగర్, పవన్ కళ్యాణ్, చంటి, యెసోబ్ తదితరుల కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల జగన్ పరిపాలనలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని సంక్షేమ పథకాలు అందగా స్వగృహాలు అందక ఇబ్బందులకు గురి అయిపోయామన్నారు. కాబట్టి ఆ పరిపాలనలో ఎలాంటి లబ్ధి పొందలేదు కాబట్టే తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుంది కాబట్టి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నామని వారు అన్నారు ఈ ఎన్నికల్లో కడప పార్లమెంటు అభ్యర్థి భూపేస్రెడ్డిని, ఎమ్మెల్యేగా ఆదినారాయణ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డియే కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయజ్యోతి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : సోమవారం ఉదయం 9:30 గంటలకు రాధాకృష్ణ కళ్యాణ మండపం నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ జరుగునని, ఈ ర్యాలీలో బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతి తెలిపారు. అనంతరం నామినేషన్ వేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ ఎన్. తులసి రెడ్డి, వివేకానంద రెడ్డి కుమార్తె సునీతరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ నామినేషన్ ప్రక్రియను జయప్రదం చేయవలసిందిగా ఆమె పేర్కొన్నారు.

# నిందితులకు ఓట్లు వేయవద్దని చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

వైబ్ సెట్లో, సోషల్ మీడియాలో పెట్టారా అని జగనన్నను ఆమె ప్రశ్నించారు. అభ్యర్థుల నేర చరిత్ర ప్రజలకు తెలియాలనే నిబంధనలు ఎన్నికల నిబంధనలో ఉందన్నారు. హత్యలో నిందితుల వైపు ఉంటారా లేక ధర్మం వైపు ఉంటారో ప్రజలే నిర్ణయించు కోవాలి అన్నారు. 40 సంవత్సరాలు పాటు కష్టపడి పని చేసిన వివేకానంద రెడ్డి ఆత్మకు సమాధానం చెప్పాలని కోరారు. ఓటు న్యాయం, ధర్మం కోసం వేయాలని కోరారు. కడప ఎంపిగా షర్మిలా రెడ్డికి, పులివెందుల ఎమ్మెల్యేగా ధృవకుమార్ రెడ్డిలు పోటి చేస్తున్నారని కాబట్టి ఇద్దరికి గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్ర మహాసంగ్రామంలో ఒకవైపు ఇండియా కూటమి మరొకవైపు దుష్ట చతుష్టయ పార్టీలు మోహరించి ఉన్నట్లు చెప్పారు. ఈ దుష్ట చతుష్టయ పార్టీలు 10 సంవత్సరాలుగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అప్పులు, అరాచకా, అవినీతి, గంజాయి, జూదాంధ్రప్రదేశ్గా మారినట్లు చెప్పారు. మళ్లీ ఇందిరమ్మ, రాజన్న రాజ్యం రావాలంటే కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజానీకం ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం జగన్ తోనే గ్రామాల అభివృద్ధి

**సతీష్ కుమార్ రెడ్డి, రవికుమార్ రెడ్డి**



వేంపల్లె మేజర్న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోనే గ్రామాలు ప్రగతి బాట పట్టాయని, ఎంతో అభివృద్ధి సాధించాయని వైఎస్సార్సీపీ నేతలు యువరాజు రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, రవికుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుప్పాలపల్లి, తాళ్లపల్లి, ముసల్ రెడ్డిగారిపల్లి గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని విస్తృత స్థాయిలో చేపట్టారు. ప్రతి గడప వద్దకు వెళ్లి ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. కేవలం అర్హతే ప్రామాణికంగా నవరత్నాల ద్వారా సంక్షేమ పాలన అందించినట్లు చెప్పారు. కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు నేరుగా సుపరి పాలన అందించడం, గత 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని మడమ తిప్పని నాయకుడిగా నిలిచారన్నారు. అలాగే 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి కూటమి పేరుతో జెండాలు జతకట్టి టిడిపి, జనసేన, బిజెపిలు ప్రజల ముందుకు వస్తున్నాయని విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికీ అఖండ విజయాన్ని అందించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, సర్పంచ్ లు లక్ష్మిదేవి, విజయ కుమారి, ఎంపిటిసి మిట్టా శ్రీనివాసులు, నాయకులు బంకా సోమేశ్వరరెడ్డి, జనార్థనరెడ్డి, విక్రమ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగమునిరెడ్డి, నారాయణరెడ్డి, రామగంగిరెడ్డి, రామశేఖర్ రెడ్డి, శ్రీరామరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణానికి ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను మళ్లింపు

**కడప జిల్లా ఎస్పీ సిద్ధార్ధ కౌశల్**




ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 22వ తేదీ సోమవారం సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి ప్రధాన రహదారిలో తిరిగే వాహనాలను ట్రాఫిక్కు అంతరాయం లేకుండా అనుకూల దారులలో పంపించడం జరుగుతుందని కావున వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలని ఆదివారం కడప జిల్లా ఎస్పీ సిదార్ధ కౌశల్ వాహనదారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం కడప చెన్నై ప్రధాన రహదారిలో ఉండడంవల్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో 22వ తేదీ సోమవారం సాయంత్రం అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్న సీతారామ కళ్యాణోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం లేకుండా వాహన, ప్రయాణికుల సౌలభ్యం కొరకు రహదారులను మళ్లించడం జరుగుతుందన్నారు. 22వ తేదీ ఉదయం 6 :00 గంటల నుంచి ఈ ప్రక్రియ అమల్లో ఉంటుందన్నారు. భక్తుల వాహనాలు మినహాయించి ఇతర ఎటువంటి వాహనాలు ఒంటిమిట్టలోకి అనుమతించవన్నారు. వాహనాలు మళ్లింపుల వివరాలు ఇలా ఉన్నాయి. కడప నుంచి తిరుపతి వెళ్లే వాహనాలు అలంఖాను పల్లె సర్కిల్ నుంచి ఊటుకూరు కూడలి, రాయచోటి మీదుగా తిరుపతికి వెళ్లాలన్నారు. తిరుపతి నుంచి కడపకు వచ్చే భారీ వాహనాలు ,రవాణా వాహనాలు రేణిగుంట నుంచి దారి మళ్లింపు వయా రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి. రాజంపేట నుంచి వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా దారి మళ్లింపు. రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలను సాలాబాద్, ఇబ్రహీంపేట, మాధవరం మీదుగా దారి మళ్లింపు.15 చోట్ల వాహన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలకు సాలాబాద్ గ్రామం సమీపంలో 5 చోట్ల వాహన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు. క్రమ పద్ధతిలో ఆ ప్రదేశాల్లో వాహనాలు నిలపాలి. అదేవిధంగా కళ్యాణ వేదిక వద్ద నుంచి కడప మార్గంలో 10 వాహన నిలుపుదల ప్రదేశాలు ఏర్పాటు చేశామని సక్రమమైన పద్ధతిలో వాహనాలు నిలుపుదల చేసి పోలీసులకు సహకరించి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# బొజ్జ రోశన్నకు మద్దతుగా ప్రచారం



పోరుమామిళ్ల, మేజర్న్యూస్: బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నకు మద్దతుగా బిజెపి నాయకులు పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధిలోని టైలర్స్ కాలనీ , ఎస్సీ కాలనీలలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. అనంతరం కూటమి అభ్యర్థి ఆయన బొజ్జ రోశన్నకు మే నెల 13వ తేదీన జరగబోవు ఎన్నికలలో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో–కన్వీనర్ పందరి, బిజెపీ మండల అధ్యక్షులు నాగేంద్ర, జిల్లా విశ్వకర్మ యోజన కన్వీనర్ రమణాచారి, మండల జనరల్ సెక్రటరీ జయరాం ,టీడీపీ నాయకులు సుబ్బారావు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : డా॥ దాసరి సుధా



పోరుమామిళ్ల మేజర్న్యూస్ : వైయస్సార్సీపి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ దాసరి సుధా నామినేషన్ వేయునట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు బద్వేల్ మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గం లోని చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు కౌన్సిలర్లు, అన్ని మండలాల ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, జేసిఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు , ప్రజలు జయప్రదం చేయవలసిందిగా ఆమె తెలిపారు.

# మోసపూరిత హామీలను నమ్మొద్దు

## వైసిపి ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి

రాజుపాళెం, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ప్రకటించిన మోస పూరిత హామీలిచ్చి గతంలో విఫలమయ్యారని మళ్లీ అదే తరహాలో ఎన్నికల్లో చెబుతున్నారని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి కడప పార్ల మెంటు అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్ర మైన రాజుపాళెంలో ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముం దు జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు జరిపారన్నారు. గడిచిన ఐదేళ్లలో రెం డేళ్ల పాటు కరోనా మహమ్మారితో అనేక ఇబ్బందులు పడిన జగనన్న సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఎక్కడ లేని విధంగా ఆధునిక హంగులతో ప్రొద్దు టూరులో మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు, మరోమారు జగనన్న ముఖ్య మంత్రి అయితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సహనం ఓర్పుతో ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని తెలిపారు. కష్టపడి పని చేస్తేనే విజయం సాధిస్తామన్నారు. ముందుగా జగనన్న అందించిన సహకారంతోనే ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమన్నారు. అలాగే నిరంతరం ప్రజల సమస్యలపైనే దృష్టి సారిస్తున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని గుర్తుంచుకోవాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి అందించిన మేలును మర్చిపోకూడదన్నారు జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల భారీ మెజార్టీని అందించేందుకు ప్రతి ఒక్క



రూ కృషి చేయాలన్నారు. మళ్లీ వైసీపీ జెండాను ఎగరవేసేందుకు పాటుపడా లన్నారు ముందుగా కొట్టాల గ్రామంలో శివ రామాలయాల్లో జరిగిన విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే రాచమల్లు ఎంపీ అవినాష్ రెడ్డిలు పాల్గొన్నారు వారికి ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పూలమాలలతో సన్మానం చేశారు ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గతంలో ఈ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన సొంత నిధులను అందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజనికుమారి, ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ రాజారాం రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల వైసీ పీ నాయకులు గౌతమ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి బలరామిరెడ్డి రంగారెడ్డి, వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు,

## స్ట్రాంగ్ రూములలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయండి

మొదటిపేజీ తరువాయి

అమర్చడంతో పాటు బ్యారికేడింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కిం పు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి, రిసెప్షన్ సెంటర్, తదితర ఏర్పాట్లను ఈ సి సూచించిన నిబంధనల మేరకు ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణా రావు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందో బస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ సరళి పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ఆదివారం బీఫామ్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.కష్టపడి పనిచేస్తే విజయం మనదేనన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో నాయకులు,కార్యకర్తలను సమాయాత్తం చేయాలన్నారు.ఈసారి ఎలాగైనా మదనపల్లెలో తెలుగుదేశం జెండా ఎగురవేయాలని తెలిపారన్నారు.అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు కష్టపడి పనిచేస్తామన్నారు.మదనపల్లి నియోజకవర్గం సైకిల్ ప్రభంజనం ఖాయమని, చరిత్రను తిరగరాసి అధినేతకు కానుకగా ఇస్తామన్నారు.బీఫామ్ అందుకున్న జహాకు షంషీర్,బద్రి,స్వరూప్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.షాజహాన్ బాషాతోపాటు నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి,సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,చల్లా రామచంద్రా రెడ్డిలు బీఫామ్ అందు కున్నారు.

## ప్రశాంతంగా ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఉ "10 గం నుండి 12 గంటల వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు మొత్తం 127 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 106 మంది విద్యార్థులు హాజరయ్యారని 21 మంది విద్యార్థులు గైహాజయ్యారని తెలిపారు.

## చంద్రబాబు చేతుల మీదుగా బి ఫారం అందుకొన్న టీడీపీ నేత నల్లారి



పీలేరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అమరావతి లో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫారం అందుకొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు చేపట్టిన రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజక వర్గాల సమీక్ష సమావేశం, నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర, చంద్రబాబు బహిరంగ సభ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తూ నియోజకవర్గ పరిధిలో కార్యకర్తలకు కష్టసుఖాల్లో అండగా ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల దృష్టిని పీలేరు వైపు మళ్లించిన కిషోర్ కుమార్ రెడ్డి కష్టానికి ఫలితంగా నియోజకవర్గ గెలుపే లక్ష్యంగా,విశ్వాసం, సంపూర్ణ నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు భారం పెట్టిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టం, కృషి, నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికి ఆదర్శంగా ఉంటానని,తన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ ముందుకు దూసుకో పోవాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీ చేస్తున్న అవినీతి పాలనపై సమరశంఖం పూరిస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గ గెలుపు చంద్రబాబుకు కానుకగా ఇస్తానన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### చదిపి రాళ్ల గోవర్ధన్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: నియోజవర్గ పరిధిలోనిమైలవరం మం డలం, రామచంద్రాయ పల్లె, మద్దిరెడ్డి పల్లె, లింగాపురం, నేలనూతల, గురవునికొట్టాల గ్రామాలలో జమ్ములమడుగు నియోజకవర్గం ఎన్డీయే కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీయే కూటమి ఎంపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిలను గెలిపించాలని చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డికి కమలం గుర్తుకు, భూపేష్ సుబ్బారామిరెడ్డి కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగే శ్వర్ రెడ్డి మైలవరం మండల ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రచార కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ఎల్ ఉద్యోగి..!



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలా పురం మండలం కొండయ్య పల్లె గ్రామానికి చెందిన గుండం మైసూరారెడ్డి ఏపీఎస్ ఎఫ్ఎల్ (ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్) లో తాత్కాలిక ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఇత ను సాధారణ ఎన్నికల్లో భాగంగా కమలా పురం ఎమ్మెల్యే కుమార్తె రమ్యతారెడ్డి వైసిపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ చేస్తు న్న ప్రచార కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఉద్యోగి అయిన గుండం మైసూరారెడ్డి పాల్గొ న్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇలా వైసిపి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొ నడం కోడ్ ఆఫ్ కండక్ట్ నియమం ప్రకారం చట్ట వ్యతిరేకం. ఇతనిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## మంత్రి పెద్దిరెడ్డిపై అభిమానం చాటుకున్న తట్టి శ్రీనివాసులు రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి తన అభి మానాన్ని చాటుకున్నారు. ఆదివారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం మంత్రి రామ సముద్రం నుండి మదనపల్లి వరకు ర్యాలీగా వచ్చారు.ఈ నేపథ్యంలో పట్టణం లోని చిత్తూరు బస్టాండ్ కూడలిలో తాటికాయలతో రూపొందించిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మంత్రి రాంచంద్రారెడ్డికి ఇంత పెద్దఎత్తున స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి ఆప్యాయంగా పలకరిం చారని, అదేవిధంగా శాలువాతో తనను సన్మానించడం జీవితంలో మర్చిపో లేనన్నారు. మంత్రి పెద్దిరెడ్డి పర్యటన వైకాపా స్థానంలో మరింత ఉత్సాహాన్ని పెంచిందని,ఇదే ఊపుతో వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించుకుందా మని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,యువనాయకులు శశాంక్ రెడ్డి,డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి,ముబషీర్ అహ్మద్, కౌన్సిలర్లు పాల్ చంద్ర శేఖర్, బాల గంగాధర్ రెడ్డి, సర్పంచులు మహేష్ బాబు, ఈశ్వరయ్య, నాయకులు సిద్ధల వేమారెడ్డి,తట్టి నాగరాజు రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,నీరుగట్టి రమణ,ఇస్మాయిల్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో కూటమి పంచతంత్రం

**ఐదు మండలాలను చుట్టి వేస్తున్న కూటమి నాయకులు - గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముక్కా ఫ్యామిలీ**

**ప్రతి మండలంలో ప్రత్యేక వ్యూహాలు - మండలానికి ఒక కుటుంబ సభ్యుని ప్రచారం,,,**

## అన్నీ తానై నడిపిస్తున్న రూపానందరెడ్డి





అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి తరఫున అన్ని తానై వ్యవహరిస్తున్న ముక్కా కుటుంబం నియోజకవర్గంలో పంచతంత్ర వ్యూహాలతో ముందుకెళ్తున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలోనూ కుటుంబ సభ్యులను వ్యక్తులు ఒక్కొక్కరుగా ఒక్కో మండలంలో ప్రచారం చేస్తూ కూటమి అభ్యర్థి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అభ్యర్థిని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ అభ్యర్థిని గెలిపించే బాధ్యత కూడా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తీసుకోవడంతో ఐదు మండలాలలోని కార్యకర్తలకు ప్రతిరోజు దిశానిర్దేశం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ముక్కారూపానందరెడ్డి ప్రతిరోజు ఒక మండలంలో పర్యటిస్తూ, ఆయన సతీమణి మరో మండలంలో పర్యటిస్తూ, ఆయన కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి మరో మండలంలోనూ, కోడలు ముక్కా శిరీష మరో మండలంలోనూ, జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ మరో మండలంలోని ప్రచారం నిర్వహిస్తూ, ఆయా మండలాలలో జనసేన బిజెపి నాయకులను కలుపుకొని పోతే ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా కుటుంబంలోని మహిళలు కూడా ప్రచారంలో పాల్గొని అభ్యర్థి గెలుపు కు కృషి చేస్తున్నడం చూస్తుంటే కూటమి అభ్యర్థి గెలుపు ముక్కా ఫ్యామిలీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థమవుతుంది.

**ప్రతిరోజు 5 మండలాలలోనూ ప్రచారం**

ప్రతిరోజు నియోజకవర్గంలోని ఐదు మండలాలలోనూ ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కూటమి అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో మండలాన్ని ఎంచుకొని అక్కడ గ్రామాల నుంచి ప్రజల వద్దకు వెళ్లి పథకాలను వివరిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు, సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రచారాలు నిర్వహిస్తూ ఎక్కడ చూసినా కూటమి అభ్యర్థి తరపున ప్రచారాలు కనిపిస్తున్నాయి. మరి నిలబెట్టుకోవడమే కాదు గెలిపించుకోవడం కూడా ముఖ్యమే అనే నినాదాన్ని నిజం చేసేందుకు ముక్కారూపానందరెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

**జోరుగా వలసలు**

రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలో టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో జోరుగా వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే అనేకమంది వైకాపా నుండి టిడిపిలో చేరిపోయి కూటమి అభ్యర్థికి మద్దతు పలుకుతున్నారు. అలాగే అతి త్వరలో పుల్లంపేట మండలంతో పాటు ఇతర మండలాల నుండి భారీగా చేరికలు ఉండే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే అనేకమంది నాయకులు కార్యకర్తలు కూటమికి మద్దతు పలికేందుకు ముందుకు వస్తున్నారని, ఇప్పటికే కూటమికి మద్దతు పలికే వారికి కూటమి నాయకులు స్వాగతం పలుకుతున్నారు. మొత్తానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాల లోనూ తమ పంచతంత్ర వ్యూహాలతో కూటమి అభ్యర్థి జోరు బాగానే కనిపిస్తుంది.

## ఎంపీగా షర్మిలమ్మ గెలుపు ఖాయం

**పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి**



చెన్నూరు, మేజర్‌న్యూస్ : కడప పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ గెలవడం ఖాయమని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో కడప పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షర్మిలమ్మ గెలవడం ఖాయమన్నారు.రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం ఇప్పుడు రాజన్న బిడ్డగా షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని ఎంపీగా ఎప్పుడు ఎన్నికలు వచ్చిన దివంగత రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారని ఇప్పుడు కూడా అలానే రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం ప్రజా సంక్షేమమే అజెండాగా పోటీ చేస్తున్న షర్మిలమ్మ జిల్లా ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని గాని బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనకు ప్రస్తుత బీజేపీ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి ఓటు వేయాలని తెలిపారు.బీజేపీ ప్రభుత్వంలో అన్ని ధరలు ఆకాశాన్ని తాకాయని పేద మధ్య తరగతి కుటుంబ జీవనం కష్టంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద మధ్య తరగతి ప్రజలు బాగా జీవించేవారన్నారు.ధరలు పెంచి పేదల కష్టాన్ని పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని.గెలుపు కోసం టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకున్నా కూటమిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. షర్మిలమ్మతోనే రాజన్న పాలన సాధ్యావుతుందని ఆమె గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువెళ్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

## వైసీపీ నుండి బీజేపీలోకి పలు కుటుంబాలు చేరిక



ముద్దనూరు,మేజర్‌న్యూస్: మండలంలోని ఉమ్మారెడ్డిపల్లె ,బొందలకుంట , ఆరవేటిపల్లె ,బడుగువారిపల్లె గ్రామాలనుంచి దాదాపు పలు కుటుంబాలు చేరాయి, ఈ సందర్భంగా బీజేపీ ఏమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు, వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కాలంటే ఆది రావాలని , అదేవిదంగా రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే యన్.డి.ఏ. కూటమి కి మద్దతు ఇవ్వాలని అనుకున్నామని తెలిపారు , ఈ కార్యక్రమంలో బొందకుంట మాజీ సర్పంచు సుబ్బయ్య, శ్రీనివాసులు, గంగప్ప నాయుడు, బాలరాజు, భార్గవ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు లబ్ది



వేంపల్లె మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలిసి ముతుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిలకు తమ అమూల్యమైన ఓటు వేయాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి చంద్ర, టిడిపి నాయకులు రామగంగిరెడ్డి, రమేష్, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత మిషన్ బోల్తా తప్పిన పెనుప్రమాదం

చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూరు ఘాట్ రోడ్‌లో వరికోత మిషన్ బోల్తా పడడంతో అందులో ఉన్న ఇద్దరు వ్యక్తు లకు తీవ్ర గాయాలు అయ్యాయి ప్రాణ నష్టం జరగలేదు ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు ఆర్టీసీ బస్సులు లారీలు పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడం జరిగింది చిట్వేల్ పోలీస్ స్టేషన్ నుండి సంబంధిత సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపడమే కాకుండా కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలియ జేశారు చిట్వేలి ప్రాంతం నుండి నెల్లూరు జిల్లాకు వరి కోత మిషన్ వెళుతూ ఉండగా ప్రమాదం జరగడం జరిగింది. సమీప గ్రామస్తులు కూడా సహాయక చర్యలలో పాల్గొన్నారు.

## బి ఫారం తీసుకున్న ప్రతి అభ్యర్థి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి: చంద్రబాబు

**టీడీపీ అభ్యర్థులకు బీ ఫారాలు ఇచ్చిన చంద్రబాబు**

**అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన టీడీపీ అధినేత**



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు. పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఆదివారం ఉండవల్లిలోని తన నివాసంలో బీ ఫారాలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి వరుసగా జిల్లాల వారీగా అభ్యర్థులకు బీ ఫారాలు తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కడప జిల్లా లోని ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజు రెడ్డికి, పులివెందల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి చదివిరాళ్ల భూపేష్ రెడ్డికి బి ఫామ్ పత్రాలు అందించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."బీ ఫారా లు తీసుకున్న ప్రతి అభ్యర్థి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులను ఎంపిక చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరి స్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి. కొందరు వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుంచి మంచి వాళ్లను మాత్రమే టీడీపీలోకి తీసుకుని నేను సీట్లు ఇచ్చా. పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైన్ ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది... ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను. రాక్షసులతో యుద్ధం చేస్తున్నామని అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. మళ్లీ రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలకు తెలియజేయండి" అని చంద్రబాబు టీడీపీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

## బాబు చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న బీటెక్ రవి




పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల తెదేపా అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదివారం తెదేపా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీఫాం పొందారు. విజయవాడలోని పార్టీ కార్యాలయం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేయుచున్న అసెంబ్లీ అభ్యర్థులకు మరియు పార్లమెంటు సభ్యులకు అధినేత చంద్రబాబు నాయుడు బీఫాంలు అందజేశారు. మన కడప జిల్లా నుంచి పోటీ చేస్తున్న బీటెక్ రవి, పుట్టా సుధాకర్ యాదవ్, చైతన్య రెడ్డి, భూపేష్ రెడ్డి, వరదరాజుల రెడ్డి తదితర తెదేపా అసెంబ్లీ , పార్లమెంట్ అభ్యర్థులు బీఫాం పొందారు. వీరు త్వరలో ఆయా అసెంబ్లీ స్థానంలో అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.

# అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు



కాశినాయన మేజర్‌న్యూస్ : కాశి నాయన మండల పరిధిలోని ఓబుళా పురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంలో ఆశ్రయం పొందిన బద్వేలు దానమయ్య అనే అనాధ వృద్ధుడికి ఆదివారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.వివరాలిలా ఉన్నాయి. బద్వేలు పట్టణంలోని గుప్తా నగర్ లో ఎవరు లేక, అనారోగ్యంతో, చేతికి పెద్ద గాయమై రోడ్డుపై నరకయాతన అనుభవిస్తున్న దానమయ్య అనే వృద్ధుడిని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ గమనించి వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాప కులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన రామకృష్ణారెడ్డి ఆ వృద్ధుడికి సపర్యలు చేసి గత వారం మంగళ వారం రోజున సేవాశ్రమంలో చేర్పించుకున్నారు. ఆ రోజు నుండి ద్రవ పదా ర్థాల తప్ప ఏమి తినలేని ఆ వృద్ధుడు ఆదివారం కన్నుమూశాడు. వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేసి మానవతను చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు సుంకె వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్ కుమార్, దాదన ప్రభా కర్ రెడ్డి, పాపిజెన్ని వివేకానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచండ భానుడు.. సెగలు కక్కుతున్న వైనం

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : సూర్య భగవానుడు ప్రచండ బానుడిగా మారాడు. దీంతో సెగలు కక్కుతున్నాయి ఉదయం ఎనిమిది గంటలనుంచే ఉబ్బ వేడి ప్రారంభమవుతుంది ఉదయం 11 గంటలకే ఎండ తీవ్రత అధికమవుతోంది దీంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. గత ఏడాదిని పోలిస్తే ఈ ఏడాది ఎండలు అత్యధికంగా ఉన్నాయి. చిన్నలు పెద్దలు తీవ్ర అవస్థలు పడుతున్నారు, వృద్ధులు వడదెబ్బకు ఎక్కడ గురవుతామని ఆందోళన పడుతున్నారు. వైద్యులు మాత్రం ఉదయం 11 గంటల తర్వాత బయట తిరగరాదని చెబుతున్నారు. సాయంత్రం ఐదు గంటలకు బయటకు రావాలని వైద్యులు సూచిస్తున్నారు ప్రజలు ఎండ వేడిమి తట్టుకోవాలంటే ఓఆర్ఎస్, మజ్జిగ, నన్నారి, ఫ్రూట్ జ్యూస్ లు సేవించాలని వైద్యులు చెబుతున్నారు. చల్లని ప్రదేశాల్లో ప్రజలు సేదతీరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చెట్ల కింద ఉంటున్నారు. అరటి బొప్పాయి మామిడి తోటల్లో పనిచేసే కార్మికులు ఎండ వేడిమికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిస్తే తప్ప వేడి తగ్గే పరిస్థితులు లేదు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

కడప, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘ నపై.. మొత్తం 572 ఫిర్యాదులు అందగా.. 569 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 21-04-2024 (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 572 ఫిర్యాదులు అందగా.. 569 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 3 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. సి.విజిల్ ద్వారా మొత్తం 351 కేసులు నమోదు కాగా అందులో 215 నిజనిర్ధారణ కాగా, 135 నిరాధారమైనవిగా గుర్తించడమైనది. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చి నప్పటి నుండి ఇప్పటి (21-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,72, 06,195 ల మేర నగదు, రూ.7,31,10,313 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,046 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది.

# ఒంటిమిట్ట రాములోరి కల్యాణానికి.. అన్ని ఏర్పాట్లు సిద్ధం..!!

**ప్రజారవాణా వ్యవస్థ, ప్రజారోగ్య భద్రతపై ప్రత్యేక చర్యలు -100 ప్రత్యేక బస్సు సర్వీసులు, 9 మెడికల్ క్యాంపుల ఏర్పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తలు - జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

కడప, మేజర్‌న్యూస: చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవంకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం.. జిల్లా అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను సంసిద్ధం చేసిందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. టిటిడి అధికారుల సమన్వయంతో జిల్లా యంత్రాంగం అన్ని ఆరోగ్య భద్రతా చర్యలను చేపడుతోందని.. ప్రతి ఒక్కరూ.. స్వీయ పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోందన్నారు. భక్తి భావంతో ఉత్సవాలు జరుగుతున్నాయని.. ఎక్కడా కూడా రాజకీయాలకు సంబంధించిన చిహ్నాలు, చిత్రాలు, ఆడియో విజువల్ అంశాలకు అవకాశం కల్పించకుండా భక్తులు సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరై.. ఉత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిజేయజేస్తున్నారు. కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, జిల్లా అధికారులు 10 రోజులుగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు.. అన్ని విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ ల ప్రత్యేక పర్యవేక్షణలో పూర్తి చేయడం జరిగింది. ఈ నెల 17వ తేదీ శ్రీరామ నవమితో ప్రారంభం అయిన బ్రహ్మోత్సవాలు 26వ తేదీ పుష్ప యాగంతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 22వ తేదీన పున్నమి వెన్నెల్లో నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవ ఘట్టాన్ని నిర్వాహకులు అత్యంత ప్రాధాన్యతో కన్నుల పండుగగా చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కళ్యాణోత్సవానికి రాష్ట్ర స్థాయి ప్రముఖులు, లక్షలాది మంది భక్తులు హాజరు కానున్న నేపథ్యంలో ఏ ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. అధికారులు పక్కాగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది.అందులో భాగంగా.. గట్టి పోలీసు భద్రతా, ఆరోగ్య భద్రతతో పాటు.. కనీస మౌలిక వసతులు, పారిశుధ్యంపై జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

**22వ తేదీకి 100 ప్రత్యేక బస్సులు..**

రవాణా పరంగా ఏ ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు, కొరత లేకుండా... 100 ప్రత్యేక బస్సులను పలు ముఖ్య ప్రదేశాల నుండి రూట్ల వారీగా కేటాయించడం జరిగిందని.. ఎపిఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డి తెలియజేసారు. ఈ నెల 22వ తేదీన కల్యాణోత్సవం రోజున ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కడప డిపో నుండి - 35 బస్సులు , పులివెందుల డిపో నుండి - 10 బస్సులు, బద్వేలు డిపో నుండి - 20 బస్సులు, జమ్మలమడుగు డిపో నుండి - 10 బస్సులు , మైదుకూరు డిపో నుండి - 05 బస్సులు, ప్రొద్దుటూరు డిపో నుండి - 20 బస్సులు, ఇతర రీజియన్ డిపోల నుండి - 40 బస్సులను (రాజంపేట నుండి 30, రాయచోటి నుండి 10) ఏర్పాటు చేయడం జరిగింది. కాగా... 22వ తేదీన నిర్వహించే కల్యాణం రోజున.. కడప వైపు నుండి వచ్చే వాహనాల పార్కింగ్ ప్రదేశం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులను తరలించేందుకు.. 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో రాజంపేట వైపు నుండి వచ్చే వాహనాల పార్కింగ్ ప్రదేశం (సాలాబాద్ క్రాస్ రోడ్ నుండి హరిత హోటల్ వరకు 4 వాహనాలను, అలాగే కడప వైపు నుండి వచ్చే వారికి ముమ్మడిగుంటపల్లె సాయిబాబా గుడి నుండి కల్యాణ వేదిక వరకు 6 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి తెలియజేశారు.

భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం..

ముఖ్యంగా భక్తుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా.. ఒకవైపు వేసవి కాల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ఈ క్రింది ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.నాగరాజు తెలియజేస్తున్నారు.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి తరపున ప్రత్యేక వైద్య శిబిరములు..**

శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల 10 రోజులతో పాటు కల్యాణోత్సవం రోజున.. దేవస్థాన సమూహ ఆలయాల పరిధిలో.. (కోదండ రామస్వామి ప్రధాన ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు) మొత్తం తొమ్మిది (9) ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో వైద్య శిబిరంలో ఒక మెడికల్ ఆఫీసర్ తోపాటు ఒక సి.హెచ్.ఓ., ఎం.ఎల్.హెచ్.పి., పి.హెచ్ఎన్, ఎంపిహెచ్ఎన్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లకు విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో బిపి, షుగర్ పేషంట్లకు అత్యవసర వైద్యం, మందులను అందుబాటులో సిద్ధంగా ఉంచామన్నారు. ప్రత్యేకించి ఈ నెల 22వ తేదీన కళ్యాణోత్సవం రోజున.. వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బందికి రాత్రి షిఫ్ట్ డ్యూటీలను కుడా కేటాయించడం జరిగిందన్నారు. ఎవరికైనా అత్యవసర అనారోగ్య పరిస్థితులు ఎదురైతే.. తక్షణమే వారిని సమీప ఆసుపత్రులకు తరలించేందుకు 108 అంబులెన్సులను తొమ్మిది వైద్య శిబిరాల వద్ద సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో ఉంచుకుని.. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా.. దినచర్యల్లో భాగంగా వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి.. మైకు అనౌన్స్ మెంట్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ప్రతి వైద్యశిబిరం నందు ఓ.ఆర్.యస్. ద్రావక కేంద్రను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంతమందికైనా ఎలాంటికొరత లేకుండా.. కావలసినన్ని ఓ.ఆర్.యస్. పాకెట్లు పంపిణీ చేయుటకు సిద్ధముగా వున్నామన్నారు. ప్రజలు ఎండకు ఎక్కువగా తిరగకుండా నీడలోనే సేద తీరుతూ ప్రతి గంట గంటకూ నీరు తాగే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# పున్నమి రాత్రివేళ.. సీతారాముల కల్యాణం

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : దేశంలో అన్ని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం చైత్ర మాసం నవమి రోజున పగలు జరిగితే.. ఒంటిమిట్టలో మాత్రం రాత్రి జరుగుతుంది. చైత్ర మాస పౌర్ణమి రోజున సీతారాముల కళ్యాణం జరుగు తుంది. శ్రీరామ నవమి ముందు రోజు నుంచి 11 రోజుల పాటు ఈ ఆల యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. పౌర్ణమిరోజు రాత్రి స్వామివారి కల్యాణం ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఏపీ ప్రభుత్వం కోదండ రామస్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణం జరిపిస్తారు.ఈ ఆలయంలోని గర్భగుడిలో పూజలను అందుకుంటున్న సీతా రామలక్ష్మణులు ఏక శిలా నిర్మితాలు. రామ భక్తుడు ఆంజనేయ స్వామి గర్భగు డిలో కాకుండా ప్రత్యేకంగా సంజీవరాయుడుగా కొలువై ఉన్నాడు.ప్రతి ఏడాది శ్రీరామనవమి సందర్భంగా తెలుగునాట శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. రామలయాలలోనే కాకుండా.. ఇళ్లలోను.. భక్తిశ్ర ద్ధలతో ఈ కల్యాణ ఘట్టాన్ని కన్నులపండువగా నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆనవాయితీకి పునాది.. భద్రాచలంలో ఏర్పడిందనేది శాస్త్రాలు చెబుతు న్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో మరో రామక్షేత్రమైన ఒంటిమిట్టలో దీనికి కాస్త విభిన్నమైన సంప్రదాయం కనిపిస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా చతుర్దశినాటి రాత్రి రాములోరి కల్యాణం జరుగుతుంది. రాముడు అయోధ్యా పురిలో జన్మించినా వనవాసంలో భాగంగా దక్షిణాది వైపు ప్రయాణం చేశారని అంటారు. అందుకే శ్రీలంక వరకూ దక్షిణభారతం పొడవునా రామాయణ ఘట్టాలకి సంబంధించిన క్షేత్రాలు కనిపిస్తూ ఉంటాయి. వాటిలో ఒంటిమిట్ట కూడా ఒకటి. ఒంటిమిట్టకు ఏకశిలా నగరం అన్న పేరు ఉంది. ఆ ఏకశిలకు దగ్గర్లోనే మృకండుడు అనే మహర్షి తపస్సు చేసుకునేవారట. రాములవారు అరణ్యవాసంలో భాగంగా అటు సంచరిస్తూ కొద్ది రోజులు మృకండునికి రక్షణగా ఇక్కడ ఉన్నారని స్థలపురాణం చెబుతోంది.రాములవారు ఇక్కడ నిలిచిన సమయంలోనే సీతాదేవికి విపరీతమైన దప్పిక కలిగిందట. అప్పుడు రామచంద్రుడు తన బాణాన్ని పాతాళంలోకి సంధించగా... మంచినీట ఊరిందని చెబుతారు. అదే ఈనాడు రామతీర్థంగా పిలుచుకునే చెరువని, రాములవారు నిలబడిన చోటే కోదండరామాలయాన్ని నిర్మించారని భక్తుల నమ్మకం. ఏకశిలకీ రామునికీ మధ్యగల అనుబంధం గురించి విజయనగర రాజులకు తెలియడంతో.... ఒంటడు, మిట్టడు అనే స్థానిక బోయల సాయంతో ఇక్కడ ఆలయాన్ని నిర్మింపచేశారట. అందుకనే ఈ ఆలయానికి ఒంటిమిట్ట రామాలయం అన్న పేరు స్థిరపడిందంటారు. ఒంటిమిట్ట ఆలయంలోని సీతారామలక్ష్మణుల విగ్రహాలు మూడూ ఒకటే శిలలో చెక్కడం విశేషం. ప్రతి రామాలయంలోనూ కనిపించే ఆంజనేయస్వామి విగ్రహం ఈ ఆలయంలో కానరాకపోవడం మరో విచిత్రం. రాములవారు ఆంజనేయుని కలవక ముందే ఇక్కడకు వచ్చారనీ... అందుకే ఇక్కడ హనుమంతుని విగ్రహం ఉండదని చెబుతుంటారు. శతాబ్దాలుగా ఒంటిమిట్ట రామాలయం భక్తులకు పుణ్యతీర్థంగా ఉండేది. పోతన సైతం ఇక్కడే భాగవతాన్ని అనువదించాడనీ, అన్నమయ్య కూడా ఈ క్షేత్రాన్ని దర్శించాడనీ చెబుతారు. 'ఇందులోనే కానవద్దా ఇతడు దైవమని/ విందువలె నొంటిమిట్ట వీర రఘురాముని' అంటూ అన్నమాచార్య కీర్తనల్లో ఒంటిమిట్ట రాముని కనిపిస్తుంది. ఇక్కడ చెప్పుకొన్న విశేషాలన్నీ ఒక ఎత్తయితే... శ్రీరామనవమి సందర్భంగా చతుర్దశి రాత్రివేళ కల్యాణాన్ని నిర్వహించడం ఒక ఎత్తు. పగటివేళ తాను రామకల్యాణాన్ని చూడలేకపోతున్నానని బాధపడుతున్న చంద్రుని ఊరడించేందుకు, రాములవారు ఇక్కడ రాత్రివేళ కల్యాణం జరిగేలా వరాన్ని ఒసగారని ఒక గాథ ప్రచారంలో ఉంది. మరో కథ ప్రకారం చంద్రవంశజులైన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా... రాత్రివేళ కల్యాణాన్ని జరిపించే ఆచారాన్ని మొదలుపెట్టారని చెబుతారు.

ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం రాత్రే ఎందుకు జరుగుతుంది ?

చారిత్రాత్మక నేపథ్యం ఉన్న కోందండరామ స్వామీ ఆలయంలో స్వామి ఆలయంలో పున్నమి వెన్నెలలో కళ్యాణం జరగడానికి పురాణాల్లో ఒక కథనం ఉంది. విష్ణుమూర్తి, లక్ష్మీదేవి వివాహం పగటి సమయంలో జరుగుతుంది. తాను అక్క లక్ష్మీదేవి పెళ్లిని చూడలేక పోతున్నానని చంద్రుడి విష్ణుమూర్తికి చెప్పడంతో.. నీ కోరిక రామావతారంలో తీరుతుందని విష్ణుమూర్తి చంద్రుడికి